క్లుప్తంగా

వెల్డింగ్ వర్కర్స్ మండల కమిటీ ఎన్నిక

నర్మెట: వెల్డింగ్ వర్కర్స్ మండల కమిటీ అధ్యక్షుడిగా బైరోజు సంతోష్‌ను ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న వెల్డర్స్ జిల్లా అధ్యక్షుడు బొట్ల శేఖర్, కార్యదర్శి ఎండి రబ్బాని పర్యవేక్షణలో కమిటీ ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మాచర్ల రవి, కార్యదర్శిగా విశ్వనాథుల దుర్గా ప్రసాద్, కోశాధికారిగా పాలబోయిన శ్రీనివాస్ ఎంపికైనారు. సభ్యులు సిరిమల్లె ప్రభాకర్, వంగ సుధాకర్, టికటపల్లి రాములు, మడికొండ సుధాకర్, విశ్వనాథుల అంజయ్య, చెవుల చంద్రమౌళితో పాటు 15 మంది సభ్యులు పాల్గొన్నారు.

నియామకం



బచ్చన్నపేట: జాతీయ మానవ హక్కుల కమిషన్ మండల అధ్యక్షుడిగా మండలంలోని బండనాగారం గ్రామానికి చెందిన ఇజ్జగిరి చంద్రశేఖర్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడి మిన్నాలపురం జలేందర్ శనివారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని, తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌ను సన్మానించి ఉత్తర్వులను అందించారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బద్దిపడిగె శ్రీనివాస్‌రెడ్డి, కొమురవెల్లి చైర్మన్ బొడిగం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

బచ్చన్నపేట: మండలంలోని బండనాగారంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గామాత ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు విరాళాలను అందజేసినట్లు ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ శివరాత్రి రాజనర్సు తెలిపారు. శనివారం కమిటీ సభ్యులతో కలిసి గ్రామంలో తిరిగి పలువురి వద్ద చందాను వసూలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని, మరి కొంత మంది దాతలు సహకరించాలని కోరారు. త్వరలోనే పండుగను నిర్వహించే తేదీలను ప్రకటిస్తామని తెలిపారు. నాయకులు చల్ల సురేందర్‌రెడ్డి, రాపెల్లి జనార్ధన్, గొరారం కనుకయ్య, బద్దిపడిగె నర్సిరెడ్డి, ఉమాకర్, మల్లయ్య పాల్గొన్నారు.

కడియం వర్గీయుడిపై ఫిర్యాదు



లింగాలఘణపురం: మండల పరిధి సిరిపురానికి చెందిన లింగాలఘణపురం పీఏసీఎస్ డైరెక్టర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి వర్గీయుడు వేముల కృష్ణారెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎమ్మెల్యే రాజయ్య వర్గీయులు గండి యాదగిరి, గట్టగల్ల శ్రీహరి, జనగామ మార్కెట్ డైరెక్టర్ గువ్వల రవి, దిశ సభ్యురాలు భాగ్యలక్ష్మి శనివారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్త శవయాత్రలో ఎమ్మెల్యే రాజయ్య డప్పుకొడుతుండగా దాన్ని మార్ఫింగ్ చేసి జై కడియం.. జై జై కడియం అంటూ నినాదాలు చేసినట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేశారని, అటు ఎమ్మెల్యేను ఇటు మాదిగ డప్పును అవహేళనగా చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

మైక్‌సెట్ బహూకరణ

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్‌లోని స్వయంభూ శ్రీ సిద్దేశ్వరాలయానికి ఓ కాటన్ ఇండస్ట్రీ వారు మైక్ సెట్‌ను బహూకరించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి చిందం వంశీ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆత్మకూరుకు చెందిన శ్రీ సిద్దేశ్వరస్వామి కాటన్ ఇండస్ట్రీ వారు మైక్‌సెట్‌ను అందించినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. ఆలయ ప్రధాన పూజారి ఓం నమశివాయ, సిబ్బంది చల్ల రాజేందర్‌రెడ్డి, మధు, లక్ష్మీకాంత్‌రెడ్డి, గంగం భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



సాంబరాజు (ఫైల్)

జఫర్‌గఢ్: విషపు పురుగు కాటుకు గురైన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని వడ్డెగూడేంలో చోటుచేసుకుంది. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. వడ్డెగూడేనికి చెందిన మంచాల సాంబరాజు (38) ఈ నెల 11న తన పంటపొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా విషపు పురుగు కాటుకు గురయ్యాడు. ఆ తర్వాత సాంబరాజు అనారోగ్యానికి గురవడంతో ఈనెల 18న చికిత్స నిమిత్తం హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య సుస్మిత ఫిర్యాదు మేరకు కేసు నమోదే చేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జనగామ రూరల్: మొక్క నాటి నినాదం చేస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తదితరులు



స్టేషన్‌ఘన్‌పూర్: మొక్క నాటుతున్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



జనగామ: కోటి వృక్షార్చన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జమున



మొక్కలతోనే మానవ మనుగడ

మొక్కలతోనే మానవ మనుగడ అని, అందుకే ప్రతి ఒక్కరూ తప్పకుండా మొక్కలు నాటాలని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవ కోటి వృక్షార్చనలో భాగంగా జిల్లా వ్యాప్తంగా శనివారం పలు గ్రామాలు, పాఠశాలల్లో వారు మొక్కలను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత తామందరిపై ఉందని గుర్తుచేశారు.

– సాక్షి నెట్‌వర్క్



చిల్పూరు: రాజవరంలో మొక్క నాటుతున్న జెడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి



కొడకండ్ల: మొక్క నాటుతున్న ఎంపీపీ జ్యోతి



నర్మెటలో .. ఎంపీడీఓ, ఎంపీఓ, సిబ్బంది



రఘునాథపల్లి: మంగళిబండ తండాలో..



బచ్చన్నపేట: ఆలింపూర్‌లో సర్పంచ్ బాల్‌రెడ్డి, ఎంపీడీఓ రఘురామకృష్ణ



లింగాలఘణపురం: కస్తూర్బా గాంధీ విద్యాలయంలో..

మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి



కొడకండ్ల: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నిర్వాహకులు

కొడకండ్ల: మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం తహసీల్దార్ అంజయ్యకు వారు వినతిపత్రం సమర్పించారు. 2017 సంవత్సరం నుంచి ప్రభుత్వం మీసేవ ట్రాన్సిలేషన్ కమీషన్ పెంచకపోవడంతోపాటు ప్రస్తుతం అన్ని రకాల సేవల ధరలు విపరీతంగా పెరగడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మీసేవల నిర్వాహకులు సతీష్, నాగరాజు, అజయ్‌కుమార్, శ్రీనివాస్‌లు తెలిపారు. 2018లో నాటి ఐటీ కమిషనర్ జయేష్ రంజన్ ఇచ్చిన ఆదేశాల మేరకు కమీషన్ పెంచడంతో పాటు తొలగించిన రేషన్‌కార్డు, పహానీ, 1బీ లాంటి సర్వీసులను మీసేవలకే పునరుద్ధరించాలని మీసేవ నిర్వాహకులు కోరారు.

దేవరుప్పుల: ప్రజలు, ప్రభుత్వం యంత్రాంగానికి నిత్యం అనుసంధానంగా సేవలు అందిస్తున్న మీసేవ నిర్వహకులను ప్రభుత్వం ఆదుకోవాలని మీసేవ అసోసియేషన్ ప్రతినిధి బ్రహ్మచారి కోరారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్ అధికారులకు అందజేశారు. మీసేవ మండలప్రతినిధులు లక్ష్మీపతి, భాస్కర్, భవాని పాల్గొన్నారు.

శాంతి సమాజానికి పాటుపడాలి



దేవరుప్పుల: ఆయా సామాజిక వర్గాలు తమ కుల దేవతలను కొలిచే క్రమంలో కులమతాలకతీతంగా శాంతి సమాజం కోసం పాటుపడాలని బీఆర్ఎస్ యువజన జిల్లా నాయకుడు, ప్రముఖ వ్యాపారీ బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ సూచించారు. శనివారం మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన విశ్వకర్మ సంఘం నాయకుల కోరిక మేరకు ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం అందించగా కృతజ్ఞతగా సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. నరసింహాచారి, వెంకన్న, యాకాంతం, మధునయ్య, వీరయ్య, కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

జఫర్‌గఢ్: మండల కేంద్రమైన సాంఘిక సంక్షేమ గురుకుల బాలిక కళాశాలలో ఖాళీగా ఉన్న ఇంటర్ మొదటి సంవత్సర ప్రవేశాల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సమత తెలిపారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో ఆమె మాట్లాడారు. జఫర్‌గఢ్ సోషల్ వేల్ఫేర్ బాలికల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరానికి ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో 9 సీట్లు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. వీటి భర్తీకి విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నదన్నారు. ప్రవేశాల కోసం జిల్లా కేంద్రంలోని సోషల్ వేల్ఫేర్ బాలుర వసతి గృహంలో ఈ నెల 28వ తేదీన ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

సేవలు మరచిపోలేం..



జనగామ: జిల్లాలో సబ్ రిజిస్ట్రార్‌గా అమ్జద్ అలీ చేసిన సేవలను ఎవరూ కూడా మరిచిపోలేరని టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు ఎండి ఖాజషరీఫ్ అన్నారు. జనగామ సబ్‌రిజిస్ట్రార్ అమ్జద్ అలీ బదిలీ కాగా శనివారం పట్టణంలోని వైష్ణవి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన వీడ్కోలు, సత్కార సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు వినోద్‌కుమార్, కొర్నేలియస్, టీఎన్‌జీవో ప్రతినధులు ఖాజా, పెండెల శ్రీనివాస్, రాజేష్, రియల్టర్లు, వ్యాపారులు, ఆయా పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు తదితరులు అమ్జద్ అలీని శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందించారు.

గుంతల పూడ్చివేత



గుంతలు పూడ్చివేస్తున్న ఆటోడ్రైవర్లు

లింగాలఘణపురం: జనగామ–జీడికల్ రోడ్డులో క్లైం సమీపంలో గుంతలమయమైన రోడ్డును శనివారం స్నేహ ఆటో యూనియన్ డ్రైవర్లు శ్రమదానంతో మట్టిపోసి పూడ్చివేశారు. జనగామ నుంచి జీడికల్ వరకు రోడ్డు గుంతలతో ప్రయాణం ఇబ్బందిగా మారడంతో విధిలేని పరిస్థితుల్లో మట్టితో గుంతలు పూడ్చారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు రాంబాబు, సభ్యులు సురేశ్, మల్లయ్య, యాకుబ్, శ్రీనివాసు, సిద్దులు, యాదగిరి, ఎల్లయ్య, వెంకటేశ్, సూర్యచంద్ర, రాజు తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలి



జనగామ రూరల్: మదర్‌థెరిస్సా జయంతిలో పాల్గొన్న పాఠశాల కరస్పాండెంట్ జయమణి జాన్

జనగామ రూరల్: సమాజంలో ప్రతీ ఒక్కరు మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకొని సేవా దృక్పదం పెపొందించుకోవాలని అగాపే గుడ్ షెఫర్డ్ పాఠశాల కరస్పాండెంట్ జయమణి జాన్ అన్నారు. శనివారం మదర్‌థెరిస్సా జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

స్టేషన్‌ఘన్‌పూర్: మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా బీఎస్పీ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తాళ్లపెల్లి వెంకటస్వామి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి, ఎస్ఎస్‌కే ఆస్పత్రిలో శనివారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బస్వగాల సిద్దన్న మాట్లాడారు. విశ్వమానవాళిని తన కుటుంబంగా భావించి అనాథలకు పెద్దదిక్కుగా నిలిచిన మానవతామూర్తి మదర్‌థెరిస్సా అన్నారు. యాకుబ్, మాదారపు విజయ్‌కుమార్, అభిషేక్, ప్రకాష్, దీపక్‌రాజ్ పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ



జనగామ రూరల్: పట్టణంలోని ఆర్యబట్ట పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. శ్రావన మాసం సందర్భంగా గ్రామాల్లో బోనాల పండుగ వైభవంగా నిర్వహిస్తారని పండుగ విశిష్టతను పాఠశాల కరస్పాండెంట్ సురేష్, ప్రిన్సిపాల్ సృజన విద్యార్థులకు తెలియజేశారు. ఉపాధ్యాయులు స్వరూప, జ్ఞానేశ్వరీ, రేఖ, విజిత, శరీష, అనుష పాల్గొన్నారు.

సామాజిక సేవలను వినియోగించుకోవాలి

కొడకండ్ల: గ్రామీణ ప్రజల సంక్షేమం కోసం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను ప్రజలు వినియోగించుకోవాలని లయన్స్‌క్లబ్ రిజీనల్ చైర్మన్ శారద, జోనల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, జిల్లా అంగర్ రిలీఫ్ చైర్మన్ దామెర సరేష్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని జీపీ వద్ద కొడకండ్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా సుస్మిత నేత్ర వైద్యశాల డాక్టర్లు 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 60 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించి త్వరలోనే ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. లయన్స్‌క్లబ్ చైర్మన్ పేరం రాము, కార్యదర్శి దోర్నం ప్రభాకర్, కోశాధికారి గాజుల రాములు, సర్పంచ్ మదుసూధన్, మార్కెట్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, రమేష్, రవిందర్, కోటేశ్వర్‌రావు, ఆసీఫ్, సుదర్శన్, జ్ఞానేశ్వరచారి, ప్రసన్నకుమార్, సోమన్న, నర్సింహరాజు, కొండయ్యపాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

తరిగొప్పుల: మండలంలోని భోజ్యాతండా సర్పంచ్‌గా భూక్య తిరుపతి నాయక్ తిరిగి బాధ్యతలు స్వీకరించారు. వరకట్న వేధింపుల కేసులో భూక్య తిరుపతి నాయక్ 14 రోజులు రిమాండ్‌లో ఉండగా అతని స్థానంలో ఉపసర్పంచ్ బానోత్ అంజయ్యను సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. కాగా, ఇటీవల భూక్య తిరుపతినాయక్ జైలు నుంచి విడుదల కాగా అతడికి తిరిగి సర్పంచ్ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు డీపీఓ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రభుత్వ కార్యాలయాలపై అవగాహన

కొడకండ్ల: మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీ, గ్రామంలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులను వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్దకు తీసుకెళ్లి అవగాహన కల్పించారు. నాలుగో శనివారం నోబ్యాగ్‌డే సందర్భంగా హెచ్ఎంలు దోర్నం ప్రభాకర్, విజయ నిర్మల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులను పోలీస్‌స్టేషన్, ఆరోగ్యకేంద్రం, ఎంఆర్సీ కార్యాలయాలకు తీసుకెళ్లి అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు కుసుమ రాజు, ఉమేష్, వెంకటయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో 'నో బ్యాగ్ డే'

జనగామ రూరల్: విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని వెంకిర్యాల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం దూడల రమేష్, గానుగుపహాడ్ ఉన్నత పాఠశాల

సంక్షిప్త సమాచారం

హెచ్ఎం రాజేందర్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా నో బ్యాగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ భగవన్‌దాస్ మాట్లాడుతూ విద్యార్థులపై ఒత్తిడి లేకుండా బడి సంచి భారాన్ని తగ్గించేందుకే నో బ్యాగ్ డే అన్నారు. ఇందులో భాగంగా శనివారం వెంకిర్యాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జీపీలను విద్యార్థులు పరిశీలించారు.

ప్రతిపక్షాల అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలి

దేవరుప్పుల: ప్రజారంజకమైన పరిపాలన అందిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం ప్రతిపక్షాల అసత్య ఆరోపణలకు దీటైన సమాధానంతో సోషల్ మీడియా ప్రతినిధులు తిప్పికొట్టాలని బీఆర్ఎస్ మండల సమన్వయకర్తలు పల్ల సుందర్‌రామిరెడ్డి, బస్వ మల్లేషమ్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం బీఆర్ఎస్ మండల కార్యాలయంలో మండలం సోషల్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ వడ్లకొండ వినయ్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ గుండె రమేష్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనకు చరమగీతం..

దేవరుప్పుల: అమరుల త్యాగాలతో సిద్ధించిన తెలంగాణను నిజాం సర్కార్‌కు తీసిపోకుండా ఎలుతున్న బీఆర్ఎస్ పాలనకు ప్రజలు చరమగీతం పాడుతారని టీపీసీసీ సభ్యుడు, కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ జిల్లా చైర్మన్ డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణనాయక్ అన్నారు. శనివారం మండలంలోని ధరావత్‌తండాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రవీందర్, కిరణ్ నాయక్, దేవా, కిషన్, భీఖ్యా, మంగ్య నాయక్ పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాలకు చెందిన 2003 టెన్త్ బ్యాచ్ విద్యార్థి రడపాకరజని భర్త వెంకటస్వామి ఇటీవల మృతి చెందాడు. కాగా, జఫర్‌గఢ్ మండలం తమ్మడపల్లి(ఐ)లో శనివారం సంతాప సభలో పూర్వ విద్యార్థులు మాచర్ల సవిత, ఉమ, స్వప్న, దివ్య, రమ, రాజేష్, శ్రీనివాస్, కిరణ్, అనిల్‌ల ఆధ్వర్యంలో రూ. 32 వేల నగదును రజనికి ఆర్థిక సాయంగా అందజేశారు.

అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్

నర్మెట: సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాలు తండాలు అభివృద్ధికి నోచుకున్నాయని, పలు సంక్షేమ పథకాలను అమలు చేసిన కేసీఆర్ అభివృద్ధి ప్రదాతగా నిలిచారని ఎంపీపి తేజావత్ గోవర్ధన్ అన్నారు. ఆగాపేటలో రూ. 10 లక్షలు ఎమ్మెల్సీ(స్థానిక సంస్థలు) నిధులు, రూ. 7 లక్షలు ఎమ్మెల్యే అభివృద్ధి నిధులతో తలపెట్టిన 525 మీటర్ల అంతర్గత సీసీ రోడ్లకు శనివారం పనులు ప్రారంభించిన ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను అఖండ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. నిధులు అందించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి ఈసందర్భంగా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ ముప్పిడి లక్ష్మి విజయప్రతాప్, జడ్పీటీసి మాలోత్ శ్రీనివాస్, ఎంపీటీసి ఏర్పుల చైతన్యా హెబ్నేజర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రామిని శివరాజ్ గుప్తా, పార్టీ మండల కోఆర్డినేటర్ నీరటి సుధాకర్, సీనియర్ నాయకులు, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలి

● అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్



ఆర్‌డీఓ, తహసీల్దార్‌తో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్

స్టేషన్‌ఘన్‌పూర్: ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది.. 18 ఏళ్ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ రెవెన్యూ అధికారులకు సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని శనివారం సందర్శించిన ఆయన.. ఆర్‌డీఓ, తహసీల్దార్‌తో మాట్లాడుతూ.. ఓటరు నమోదు ప్రక్రియపై ప్రత్యేక చొరవతో పనిచేయాలని సూచించారు. నూతన ఓటరు నమోదుకు ఫారం–6, మార్పులు, చేర్పులకు ఫారం–8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికే జీపీల్లో ఓటరు జాబితాలు అందుబాటులో ఉన్నాయని, అభ్యంతరాలుంటే సెప్టెంబర్ 19లోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. అక్టోబర్‌లో ఫైనల్ జాబితా ప్రకటిస్తామన్నారు. ఓటర్ల జాబితాలో సవరణకు ఈనెల 26, 27, వచ్చే నెల 2, 3 తేదీల్లో బీఎల్‌ఓలు తమ పరిధి పోలింగ్ కేంద్రాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ అనిల్‌కుమార్, ఆర్‌డీఓ వాసం రామ్మూర్తి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

ఎన్నికల నియమ, నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్‌డీఓ వాసం రామ్మూర్తి అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ఎన్నికల సెక్టోరియల్ అధికారుల ప్రత్యేక సమావేశాన్ని శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డీఓ మాట్లాడారు. ఘన్‌పూర్ తహసీల్దార్ వెంకటేశ్వర్లుతో పాటు వివిధ మండలాల తహసీల్దార్లు, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్‌కేంద్రాల సందర్శన

ప్రత్యేక ఓటరు నమోదు సందర్భంగా మండలంలోని స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి, నమిలిగొండలోని పోలింగ్ కేంద్రాలను ఆర్‌డీఓ సందర్శించారు. ఈ సందర్భంగా బీఎల్‌ఓలతో మాట్లాడుతూ నూతన ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో సవరణలకు దరఖాస్తులను స్వీకరించాలన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

తరిగొప్పుల: మండల పరిధి పలు పోలింగ్ కేంద్రాలను ఆర్డీఓ మురళీకృష్ణ శనివారం తనిఖీ చేశారు. ఓటరు నమోదు, సవరణ, తొలగింపునకు చేపట్టిన స్పెషల్ క్యాంపెయిన్‌ను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ నాగదివ్య, సీఐ నాగబాబు, ఎస్సై దూదిమెట్ల నరేష్, హెచ్ఎం రామచంద్రం ఉన్నారు.

అట్రాసిటి కేసులు నమోదు చేయాలి



ఆందోళన చేస్తున్న దళితులు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని మహదేవస్వామి ఆలయానికి జాతీయ రహదారి నుంచి వెళ్లే దారిని సర్పంచ్, తన కుటుంబ సభ్యులు కబ్జా చేశారని ప్రశ్నించిన దళితులపై ఆకారణంగా కేసులు పెట్టారని, తాము ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించుకోవడం లేదని పలువురు దళితులు శనివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండాలు చేతబట్టుకొని నిరసన తెలిపారు. తాము ఫిర్యాదు చేసిన సర్పంచ్, తన అనుచరులపై వెంటనే అట్రాసిటి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. శాడ శ్రీనివాస్, సింగారపు సాయిలు, కర్రె నాగరాజు, కడారి నర్సయ్య, కొత్తపల్లి రవి, కడారి అంజనేయులు, శాగ యాదగిరి, బిర్రు శేఖర్, బాబు, బాలయ్య, ఉన్నారు.

ఆలయ దారి వివాదంపై డీపీఓ విచారణ

మండల కేంద్రంలోని మహాదేవస్వామి ఆలయానికి జాతీయ రహదారి నుంచి వెళ్లే దారిపై కొన్నాళ్లుగా వివాదం కొనసాగుతోంది. ఆలయ దారిని సర్పంచ్ కుటుంబ సభ్యులు కబ్జా చేశారని ఇటీవల స్థానిక దళితులు డీపీఓకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు డీపీఓ రంగాచారి శనివారం గ్రామంలో విచారణ చేపట్టారు. ఆలయానికి గతంలో ఉన్న దారిపై స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. ఆలయ దారిపై పూర్తి విచారణ చేపట్టనున్నట్లు డీపీఓ తెలిపినట్లు స్థానికులు పేర్కొన్నారు.

సమష్టిగా ఉంటేనే బలోపేతం

చిల్పూరు: గ్రామైక్య సంఘాలు సమష్టిగా ఉంటేనే బలోపేతం అవుతాయని అందుకు నిదర్శనం భారతి మండల సమాఖ్య అని ఐకేపీ ఏపీఎం ఈద రమేష్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం భారతి పరస్పర సహకార పరిషత్, మార్కెటింగ్ మండల మహిళా సమాఖ్య పరిషత్ 7వ వార్షిక మహాసభ, నూతన కమిటీ ఎన్నిక శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ మహిళలు తమ కాళ్లమీద తాము నిలబడేందుకు ప్రభుత్వం మహిళా సంఘాలను ఏర్పాటు చేసిందన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దూలమ్మ డీపీఎం వరలక్ష్మి, స్త్రీనిధి మేనేజర్ నిర్మల, సీసీలు శ్రీనివాస్, కనుకచంద్ర, ఏదునూరి రమాదేవి, శోభ, అకౌంటెంట్ రమ పాల్గొన్నారు. అనంతరం కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. అధ్యక్షురాలుగా తాళ్లపల్లి స్వప్న, కార్యదర్శిగా మానస, కోశాధికారిగా ఉమ, ఉపాధ్యక్షురాలుగా శారద, సహాయకార్యదర్శిగా రేణుక ఎన్నికయ్యారు.

తెలంగాణలో కుటుంబ, అవినీతి పాలన



జనగామ: కర్ణాటక ఎమ్మెల్యేను సత్కరిస్తున్న దశమంతరెడ్డి, నాయకులు

జనగామ: తెలంగాణలో కుటుంబ, అవినీతి పాలన నడుస్తుంటే, కేంద్రంలో మోదీ నాయకత్వంలో అవినీతి లేని నీతి, విలువలతో కూడిన రాజకీయాలు ఉన్నాయని కర్ణాటక రాష్ట్ర తిరాల్ద్ నియోజకవర్గ ఎమ్మెల్యే సిద్ధప్ప కల్లప్ప సవాడి అన్నారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి స్వగృహంలో శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కర్ణాటక రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓటమి పాలు కావడానికి తమ సీఎం చేసిన చిన్న చిన్న తప్పులే కారణమని అన్నారు. ఈ సమావేశంలో కల్నల్ డాక్టర్ భిక్షపతి, కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, నాయకులు కొంతం శ్రీనివాస్, వారనాసి పవన్‌శర్మ, సంపత్, శివరాజఖ్ యాదవ్, సౌడ రమేష్, శానబోయిన మహిపాల్‌తోపాటు తదితరులు ఉన్నారు.

ఎయిర్‌పోర్టులో కర్ణాటక ఎమ్మెల్యేకు వీడ్కోలు

నియోజకవర్గంలో ప్రవాస్ యోజనలో భాగంగా వారం రోజుల పాటు పర్యటించి తిరిగి పనమైన కర్ణాటక ఎమ్మెల్యే సిద్దయ్య కల్లప్ప సవాడీకి రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్టులో బీజేపీ నాయకులు శనివారం వీడ్కోలు పలికారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, సౌడ రమేష్, తదితరులు ఎయిర్ పోర్టులో ఆయనను సత్కరించారు. జనగామ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధిలో తమ పాత్ర చిరకాలం నిలుస్తుందని జిల్లా నాయకులు అన్నారు.

స్టేషన్‌లో బీజేపీ జెండా ఎగరాలి

రఘునాథపల్లి/స్టేషన్‌ఘన్‌పూర్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీజేపీ జెండా ఎగిరేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అవిశ్రాంతిగా కృషి చేయాలని కర్ణాటక రాష్ట్రం కుంద్గోల్ ఎమ్మెల్యే ఎంఆర్ పాటిల్ పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా రఘునాథపల్లి స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ నిరంకుశ, అవినీతి పాలన సాగిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ సర్కార్‌ను గద్దె దించి అవినీతి పాలనను అంతమొందించాలని అన్నారు. రాష్ట్ర నాయకుడు మాదాసు వెంకటేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలు కడియం శ్రీహరి, డాక్టర్ రాజయ్య దొందుదొందేనని, కడియం శ్రీహరి పెద్ద దొంగ అయితే, రాజయ్య చిన్న దొంగ అని అన్నారు. అధ్యక్షతన నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగేందర్‌రెడ్డి, హన్మకొండ జిల్లా కార్యదర్శి బొజ్జపల్లి సుభాష్, వల్లాల వెంకటేష్‌యాదవ్ మోర్చ మండల అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు, మండల కమిటీ, బూత్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.